వాలీబాల్ చాంప్ సెయింట్ అంథోనీ

హైదరాబాద్, ఆట ప్రతినిధి: జీహెచ్ఎంసీ సమ్మర్ కోచింగ్ క్యాంప్ వాలీబాల్ చాంపియన్‌షిప్‌లో సెయింట్ అంథోనీ జట్టు విజేతగా నిలిచింది. శనివారం జరిగిన బాలికల అండర్-16 ఫైనల్లో సెయింట్ అంథోనీ 25-15 తేడాతో ముషీరాబాద్ జట్టుపై విజయం సాధించింది. బాలుర తుది పోరులో ఆదయ్య నగర్ 25-15, 25-20తో ముషీరాబాద్ జట్టుపై విజయం సాధించింది. పోటీల ముగింపు కార్యక్రమానికి భారత వాలీబాల్ మాజీ ప్లేయర్ కిరణ్ రెడ్డి హాజరై ట్రోఫీలు అందజేశారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా సాధారణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా నా క్లయింటు శ్రీ డి.ఆర్.ఆర్. కృష్ణారావు తండ్రి లేటు రామారావు, వయస్సు 69 సం||లు, నివాసం: ఇం.నం. 6-41, దుర్గా ఎస్టేట్స్, దీప్తి శ్రీ నగర్, ఫేజ్-II-మియాపూర్, చందానగర్, శేరిలింగంపల్లి మున్సిపాలిటీ, హైదరాబాద్-50, రంగారెడ్డి జిల్లా గారు, నా క్లయింటు రెండవ కుమారుడు అనగా శ్రీ డి.శశాంక్ యొక్క సహచరులమని చెప్పుకుంటూ తిరుగుతున్న గుర్తు తెలియని వ్యక్తుల నుండి అనవసర ఆటంకాలు ఎదుర్కొంటున్నారు మరియు వారు నా క్లయింటు రెండవ కుమారుడు శ్రీ డి.శశాంక్‌కు అడ్వాన్స్‌డ్ అమౌంట్స్ ఇచ్చారని పేర్కొంటున్నారు. ఇప్పుడు వారు అట్టి లావాదేవిలతో ఎటువంటి సంబంధంలేని నా క్లయింటును తిరిగివెల్లించమని డిమాండ్ చేస్తున్నారు. నా క్లయింటుకు అతని రెండవ కుమారుడు శ్రీ డి.శశాంక్ చేసిన లావాదేవిల గురించి తెలియదు, అలాగే నా క్లయింటుకు తెలియకుండా లేదా అనుమతి లేదా హామీ లేకుండా చేసినటువంటి లావాదేవిలకు సంబంధించి నా క్లయింటుకు ఎటువంటి బాధ్యత లేదు. కావునా, నా క్లయింటు రెండవ కుమారుడు శ్రీ డి.శశాంక్ చేసిన లేదా చేయబోయిన లేదా భవిష్యత్‌లో చేయబోయే లావాదేవిలకు సంబంధించి మరియు నా క్లయింటు రెండవ కుమారుడుకు సంబంధించిన అట్టి లావాదేవిలపై ఏవైనా క్లెయిమ్‌లు లేదా ఏవైనా చట్టపరమైన వివాదాల నిమిత్తం నా క్లయింటు ఎట్టి చట్టబద్ధ బాధ్యతలు ఏ విధంగాను కలిగి ఉండరని ఇందుమూలంగా సాధారణ ప్రజలను హెచ్చరించడమైనది. దయచేసి నా క్లయింటు ఒక సీనియర్ సిటిజన్ అని మరియు అతను అతని రెండవ కుమారుడు శ్రీ శశాంక్‌తో అతని సంబంధాలను తెంచుకున్నారని మరియు అలాగే అతను అతని రెండవ కుమారుడు శ్రీ శశాంక్‌కు సంబంధించి నైతిక లేదా సామాజిక లేదా చట్టబద్ధ బాధ్యత కలిగిలేరని గమనించగలరు. నా క్లయింటు రెండవ కుమారుడు శ్రీ శశాంక్ చేసినట్టి లావాదేవిలతో నా క్లయింటును ఆటంకపరిచే వారిపై అవసరమైన చట్టపరమైన చర్యలు నా క్లయింటు తీసుకొనెదరు. ఎవరికైనా అభ్యంతరాలుంటే తగిన లీగల్ ఫోరంను సంప్రదించవచ్చు.

సం/- మురళీధర్ పట్నాయక్ కె.వి.
న్యాయవాది
104, అబోడ్ ట్రెండ్స్, లక్ష్మీనగర్ కాలనీ, మియాపూర్, హైదరాబాద్-49. సెల్:9963736753

మాజీ మంత్రి మల్లారెడ్డి స్థలంలో దౌర్జన్యం

- అనధికారికంగా చొరబడి సీసీ కెమెరాలు, షెడ్డు కూల్చివేత
- స్థలంలో రాత్రికిరాత్రే వెలిసిన తాత్కాలిక రేకుల ప్రహరీ
- సుచిత్రలో రణరంగంగా మారిన భూ వివాదం

వివాదాస్పదంగా మారిన స్థలంలో షెడ్డును కూల్చివేసిన దృశ్యం

కుత్బుల్లాపూర్, మే18: మాజీ మంత్రి, మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి స్థలంలో కొంతమంది వ్యక్తులు దౌర్జన్యంగా ప్రవేశించి అక్రమ నిర్మాణానికి తెర లేపారు. అంతటితో ఆగకుండా అందులో ఉన్న షెడ్డు, ఇతర నిర్మాణాలను కూల్చివేయడంతో పాటు సీసీ కెమెరాలను ధ్వంసం చేసి స్థలానికి రక్షణగా ఉన్న సెక్యూరిటీ సిబ్బంది పై దాడికి యత్నించారు. ఈ ఘటన కుత్బుల్లాపూర్‌లోని సుచిత్రలో నెలకొంది. సుచిత్రలోని సర్వేనంబర్ 82లో 1.29 గుంటల స్థలంతో పాటు సర్వే నంబర్ 83లో మూడు వేల గజాల స్థలాన్ని మాజీ మంత్రి మల్లారెడ్డి 2011లో దూల్‌చంద్ అనే వ్యక్తి వద్ద నుంచి తన అల్లుడు మర్రి రాజశేఖర్‌రెడ్డి, తన కొడుకు భద్రారెడ్డి పేరిట కొనుగోలు చేశారు. అప్పటి నుంచి ఆ స్థలాన్ని ప్రైవేట్ వాహనాల పార్కింగ్‌కు కిరాయికి ఇచ్చారు. ఈ నేపథ్యంలో కొంతమంది ఈ సర్వే నంబరులో తమ స్థలం ఉందని ఆరోపిస్తూ వస్తున్నారు. ఈ వ్యవహారంపై న్యాయస్థానంలో కేసు పెండింగ్‌లో ఉంది. అయితే కోర్టులకు సెలవులు ఉండటాన్ని అనుకూలంగా మలుచుకున్న కొందరు వ్యక్తులు శుక్రవారం అర్ధరాత్రి దౌర్జన్యంగా ఆ స్థలంలోకి ప్రవేశించారు. సుమారు 50 మంది వచ్చి ప్రధాన గేటును ధ్వంసం చేసి లోపలికి ప్రవేశించారు. సెక్యూరిటీ సిబ్బందిపై దాడికి యత్నించారు. సీసీ కెమెరాలను సైతం ధ్వంసం చేశారు. జేసీబీ తీసుకువచ్చి అందులో ఉన్న షెడ్డు, ఇతర నిర్మాణాలను కూల్చివేశారు. అదే స్థలంలో రాత్రికి రాత్రే తాత్కాలిక రేకులతో ప్రహరీని నిర్మించారు. శనివారం ఉదయం విషయం తెలుసుకున్న ఎమ్మెల్యేలు చామకూర మల్లారెడ్డి, మర్రి రాజశేఖర్‌రెడ్డితో పాటు మల్లారెడ్డి కొడుకు భద్రారెడ్డి, ఇతరులు ఘటనా స్థలానికి చేరుకొని పోలీసులకు సమాచారం అందించారు. స్థలం మధ్యలో వెలిసిన అక్రమ ప్రహరీ నిర్మాణాన్ని మల్లారెడ్డి అనుచరులు తొలగించారు. దీంతో కాసేపు అక్కడ ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకోవడంతో ఇరువర్గాల మధ్య వాగ్వాదం జరిగింది. పోలీసులు ఇరు వర్గాలను అదుపు చేసి ఎలాంటి ఘర్షణ చోటు చేసుకోకుండా చర్యలు తీసుకున్నారు. కాగా ఇరువురి మధ్య నెలకొన్న భూ వివాదంతో పేట్ బషీరాబాద్ పోలీసులు స్థలం హద్దుల కోసం రెవెన్యూ అధికార యంత్రాంగం సహాయం తీసుకున్నారు. ఘటనా స్థలానికి కుత్బుల్లాపూర్ తాసీల్దార్ రహమాన్ చేరుకొని పరిశీలించి, ఏడీ సర్వే చేయించేందుకు తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ విషయంపై సీఐ విజయ్ వర్ధన్‌ను వివరణ కోరగా.. ఇరువర్గాల పై అక్రమంగా స్థలంలోకి ప్రవేశించడం (ట్రెస్‌పాస్), ఆస్తి ధ్వంసం కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఇదంతా కక్షపూరిత చర్యే : మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అరాచకం కొనసాగుతుందని, తనపై కక్షపూరితంగా కుట్రపన్నిందని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సుచిత్రలోని సర్వే నంబర్ 82లో ఒక ఎకరా 29 గుంటలు, సర్వే నంబర్ 83లో 3 వేల గజాల స్థలాన్ని దూల్‌చంద్ అనే వ్యక్తి నుంచి 2011లో కొనుగోలు చేసి తన అల్లుడు మర్రి రాజశేఖర్‌రెడ్డి, కొడుకు భద్రారెడ్డి పేరిట రిజిస్ట్రేషన్ చేశామన్నారు. దౌర్జన్యంగా తన స్థలంలో ప్రస్తుతం వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ నేత శ్రీనివాస్‌రెడ్డి తో పాటు మరికొంత మంది దౌర్జన్యంగా తాము కొనుగోలు చేసిన స్థలంలో చొరబడ్డారని మాజీ మంత్రి మల్లారెడ్డి తెలిపారు. తాను ఎంపీగా ఉన్న కాలం నుంచి ఈ భూమిపై వివాదం కోర్టులో నడుస్తుందని, అప్పటి నుంచి ఇప్పటి వరకు భూమిపై వచ్చే ట్యాక్స్, కరెంటు బిల్లు చెల్లిస్తున్నామన్నారు. గత కొన్నేండ్ల నుంచి ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌తో పాటు శ్రీనివాస్‌రెడ్డి మరికొంత మంది తనను ఆశ్రయించారని, అప్పుడే స్పష్టంగా తన భూమిలో ఏదైనా అదనపు భూమి ఉంటే వెంటనే ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నానని, ఎలాంటి సర్వేకైనా తాను సిద్ధమని చెప్పానన్నారు. ఎన్నికలైన తర్వాత దౌర్జన్యంగా చొరబడి రాత్రికి రాత్రే స్థలంలో ఉన్న షెడ్డు, ఇతర వాటిని ధ్వంసం చేసి సగానికి పైగా ఆక్రమించేందుకు రేకుల కంచెను వేశారన్నారు. డబ్బులు పెట్టి కొనుగోలు చేసిన స్థలంలో అక్రమంగా, దౌర్జన్యంగా చొరబడితే చూస్తూ ఊరుకోబోమని, ఎంతవరకైనా న్యాయ పోరాటానికి సిద్ధంగా ఉన్నామన్నారు.

నిష్పక్షపాతంగా దర్యాప్తు చేయాలి

మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

సుచిత్రలో నా సొంత స్థలంలో జరిగిన భూ వివాదంపై దర్యాప్తు సంస్థలు నిష్పక్షపాతంగా దర్యాప్తు చేయాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి ఒక ప్రకటన ద్వారా కోరారు. రాష్ట్రంలో 144 సెక్షన్ అమలులో ఉన్న సమయంలో ఇలాంటి ఘటనలు జరగడం దురదృష్టకరమన్నారు.నా భూమిలో కొంతమంది వ్యక్తులు ప్రవేశించి, ఉద్దేశపూర్వకంగా తాత్కాలిక ప్రహరీలను ఏర్పాటు చేసి తమ ఆస్తులను ధ్వంసం చేయడం అప్రజాస్వామికమన్నారు. ఈ ఘటనను పోలీస్ యంత్రాంగం సకాలంలో గుర్తించకపోవడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. చట్టపరమైన హక్కులు, వ్యక్తిగత భద్రతపై దాడి చేస్తున్న ఈ ఘటనపై విశ్వసనీయ సంస్థలతో నిష్పక్షపాతంగా దర్యాప్తు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దౌర్జన్యంగా భూమిలోకి ప్రవేశించిన వ్యక్తులు ఇక్కడ అదనపు భూమి ఉందని ఆరోపిస్తున్నారని, వాస్తవానికి అదనపు భూమి ఉందనే విషయాన్ని ఏడీ సర్వే ద్వారా తేల్చాలే తప్పా ప్రైవేటు వ్యక్తులు ఎలా చెబుతారని ప్రశ్నించారు. తాము ఏడీ సర్వేకు పూర్తిగా సహకరిస్తామన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PACKERS & MOVERS

★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-328125

PEST CONTROL

★ARG పెస్ట్ కంట్రోల్, సర్వీస్, చెదలు 2BHK 2,000/-, 3BHK 2,500/-, బొద్దింకలు జెల్ 599/- చీమలు, ఎలుకలు, నల్లులు, బల్లులు, న్యూ కన్‌స్ట్రక్షన్ 10 yrs. వారెంటీ. Ph: 9912808736. NT-328116

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-328144

COMMERCIAL FOR SALE

★Commercial 1st Floor Abids 3528 Sft. Attached Men / Women Rest Rooms. Most Suitable for BPO. Chance Deal. Rs. 5,299/- Sft. clr. Title, No dedicated parking. 9948350002. NT-328338

PLOT FOR SALE

★Plot No. B-40, Suvarnakuteer Phase-4, Vityal Village & Gram Panchayat, Farooq Nagar Mandal, Shadnagar, 244.44 Sq.yds., East Face. 9542757668. NT-3341206

★మహదేవ్ రియల్ ఎస్టేట్స్: ప్లాట్లు అమ్మబడును, కొనబడును. తాండ్ర నాగరాజు (రాజ్). 9493592448. NT-327833

★6,50,000/- రూ.లకే 242 చ||గ|| 2 గుంటల ఫామ్ ల్యాండ్. పండ్లచెట్లు, కూరగాయలు, ఆకుకూరల పెంపకం. 5 సం|| Maintenance Free. యాదాద్రి టెంపుల్ @ ఆలేరు టౌన్. 9010155585, 9912155585. NT-327644

★కే|| 9 లక్షలకే DTCP అప్రూవ్డ్ ప్లాట్లు నియర్ వంగపల్లి/బీబీనగర్ & ఘట్‌కేసర్ HMDA ప్లాట్లు కలవు. మీ పిల్లల భవిష్యత్తుకై ఇప్పుడే కాల్ చేయండి. 9666703666. NT-320393

★షాద్‌నగర్ @ కేశంపేట టౌన్‌లో DTCP లేఔట్లో ఫుల్ డెవలప్‌మెంట్స్‌తో 0% ఇంట్రెస్టుతో 40 EMI పద్ధతిలో ఓపెన్ ప్లాట్స్ కలవు. డైరెక్ట్ కంపెనీ ఆఫర్, సైట్ విజిట్ కొరకు సంప్ర: 9949695027. NT-327828

రెసిడెన్షియల్ ప్లాట్లు

★నియర్ యాదగిరిగుట్ట తక్కువ ధరలో రెసిడెన్షియల్ ప్లాట్స్ కలవు. క్లియర్ టైటిల్, ఫ్రీ రిజిస్ట్రేషన్, 40x30 రోడ్. సంప్ర: 6309771255. NT-320394

LAND FOR LEASE

★Agriculture Land total 32 Acres for Lease for Agriculture purpose, 3 Bores and Electricity and Drip System available at Kodangal -Bijapur Highway Road. Contact: 9700147147, 9393036489. NT-Giridhar

LAND FOR SALE

★శ్రీశైలం హైవేలో 12 ఎకరాలు DTCP లేఅవుట్ LP No. వచ్చింది మార్కెటింగ్‌కు ఇవ్వబడును. అడ్వాన్స్ రూ||లు కంపల్సరీ ఉంటుంది. 9177619716. NT-328341

★సాగర్ హైవే ఫేసింగ్ వెంచర్‌కు అనుకూలమైన జోన్‌లో 2 ఎకరాలు మరియు 4 ఎకరాలు & 11.5 ఎకరాలు కలవు. సంప్ర: 9701253555. NT-339504

FLAT FOR SALE

★L.B.Nagar-Nagole Main Road Sainagar Rd.No. 3, Near Swagath Grand, Fully Furnished Flat, 2nd Floor, 1200 Sft., N/F with Car Parking. 9030112525. NT-333854

★1520 Sft. 3BHK Aptmnt / Prime Location Banjara Hills / Masab-tank UDS 61 Sq.y., 4th Floor with all Amenities. 8130802244. NT-327829

HOUSE FOR SALE

★KUNTLOOR, GVR Colony, Beside Central Nursery, N/F, 2BHK Inde. House Sale. All amenities, 30 Feet Road, 100% Vaastu. 70 Lakhs Negot: 8688813460. NT-327703

★65 SQR. G+2+ Pent House Rental Income-22,000/-, E/F, 100% vaasthu, Rs. 45L, with Municipal Permission, Venkanna Hills, Kaman, Chinthal, Jeedimetla. Cell: 9246506857. NT-327701

HOUSES AND FLATS

★Independent House for Sale at Banjara Hills, Gated Com. Flat for Sale and Rent at Banjara Hills. 9000755155. NT-327640

COMMERCIAL SPACE FOR SALE

★Commercial BIT Opp. MICROSOFT DATA CENTER, 2420.Sq.yds. 22,000/- per Sq.yd. on Parigi Road Highway Facing Shadnagar, Negotiable on spot Registration. Ph: 9000579090 / 9154187556. NT-328149

COMMERCIAL PROPERTY SALE

★G+2 Commercial Building, 560 Square Yds., 2 Side Road, Jai Bhavani Restaurent & Bar Building, Pillar No. 102, N/S Face, Rental Income 4 Lakh. Ph: 9848035071, 7032194227. NT-001

WANTED

jobs Apply Now!

★రసూల్‌పుర, సికింద్రాబాద్‌లో గల లాండ్రీలో బట్టలు ఇస్త్రీ చేయుటకు, మడత పెట్టుటకు ఆడవారు కావలెను. మంచి జీతము, బోనస్ ఇవ్వబడును. సంప్రదించవలసిన నెం. 9849984145. NT-4757

★రసూల్‌పుర, సికింద్రాబాద్‌లో గల లాండ్రీలో బట్టలు ఇస్త్రీ చేయుటకు, మగవారు కావలెను. మంచి జీతము, బోనస్ ఇవ్వబడును. సంప్రదించవలసిన నెం. 9849984145. NT-4757

★Wanted Insurance Executive having Min. 2 Yrs. Experience for a Reputed Hospital. Staying around Moula Ali, Hyd. are preferred. Contact: 9963101534. NT-6787

★40 to 60 Ys వారికి మాత్రమే, Real Estate రంగంలో భారత దేశంలోనే ప్రథమ స్థానంలో గల కార్పొరేషన్ కంపెనీలో మేనేజర్స్ కావలెను. నెలకు 2 Lkh. G.V.Reddy: 9491337309. NT-328139

★L.B.నగర్ ప్రముఖ రియల్ ఎస్టేట్ ఆఫీస్ నందు లేడీ రిసెప్షనిస్ట్, లేడీ టెలికాలర్లు, మార్కెటింగ్ టీం లీడర్లు కావలెను. మంచి జీతం + కమీషన్ ఇవ్వబడును. Ph: 9440499532 / 8096403602. NT-327629

★రియల్ ఎస్టేట్ సంస్థ కొరకు సొంత కారు ఉండి, మా కంపెనీలో మార్కెటింగ్ చేయుటకు అనుభవము కల్గిన వారికి ఇదే మా ఆహ్వానం. సంప్రదించండి: 7981217883. NT-339501

★Required Qualified & Experienced Lady Teachers for SAV HIGH SCHOOL (EM) Anantha Saraswathi Nagar East Anand Bagh. Contact: 9985645292, 9701264412. NT-327615

★Wanted Marketing Team associates to sell Plots, Flats Villas in Hyderabad & Mumbai Highway. No Salary, Good Commission Monthly Bonazas. Hard work interest Serious people only call: 7416613247, 9394853247. NT-327623

WANTED

★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ ఉప్పల్ నందు మార్కెటింగ్ చేయుటకు టీమ్ లీడర్స్ / ఎగ్జిక్యూటివ్స్ / టెలికాలర్స్ అర్జెంటుగా కావలెను. మంచి కమీషన్ & ఇన్సెంటివ్స్ కలవు. 7702282121 / 9966411131. NT-328117

★Wanted Graphic Designer/DTP Operator Fresher / Experience in Coreldraw, Photoshop, work in Narayanguda. Ph: 9246509038. NT-334103

★R.T.C X రోడ్స్ అశోక్‌నగర్ బాయ్స్ హాస్టల్ వంటశాలలో వంటమనుషులుగా & హెల్పర్స్‌గా స్త్రీ/పురుషులు కావలెను. మంచి జీతం, ఉచిత వసతి + భోజనం. ఫోన్: 9949338350. NT-328150

★Veritas Sainik School, Shamirpet, Hyderabad-502 279, we are hiring Teachers, Vice Principal (PGT with VP Experience), Pre Primary (Mother Teacher) PRT: Telugu, Hindi, English, Science, Social, Computers, Dance, Music, Art & Craft. Eligibility: NTT / Montessori / D.Ed. / B.Ed. / HPT / TPT; TET / CTET Qualified with CBSE Experience (Sainik School Experience). Salary at Industry best for appropriate Candidate. Submit your CV: hrvsshyd@gmail.com, Visit our website: www.veritassainikschool.com, Cell: 9281451379. NT-MBNR

★ఉప్పల్ దుర్గ కర్రీస్ పాయింట్‌లో కర్రీస్ కట్టుటకు బాయ్/గర్ల్ కావలెను. టైమింగ్ 11.00 AM to 10.00 PM, లంచ్ బ్రేక్ 2 గంటలు (3.30 PM to 5.30 PM). మంచి జీతం ఇవ్వబడును. Ph: 9030511159. NT-334203

★Pranathi Electronics Company immediately hiring Junior Accountant Tally, Accounts, MS Office. Ph: 9391089869. NT-97379

★Wanted Customer Relationships Executive (Only Female), Good Looking & Communication Skills. Qualification: Graduate, Language: Telugu, Hindi, English at Kothapet. Ph: 9490547740, 7032059074. NT-1920

★ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. Ph: 8977639662 / 8977639663. NT-327714-All

BUSINESS OFFER

★ఫ్రాంచైసీ తీసుకోండి లేదా ఒకసారి పెట్టుబడి పెట్టి ప్రతిరోజు లాభాలు పొందవచ్చు. అగ్రిమెంట్ కలదు. ఆఫీస్ అడ్రస్: నాగోల్ ఎక్స్ రోడ్. 9381721590. NT-339503

CHANGE OF NAME

★I, JALARAM, S/o. Tararam, R/o. H.No. 2-7-123/7, Machabollaram, Mandal: Alwal, Dist: Medchal-Malkajgiri, Telangana-500 010. My Name and My Father Name is Mentioned in My Educational Certificates as JALARAM, S/o. Tararam. Henceforth shall be known as JALARAM CHOWDHARY, S/o. Tararam Chowdhary. NT-334205

★I, MEENA KUMARI RAI (Old Name), W/o. Ramajali Uttam, Age: 52 years, Occ: Teacher, R/o. P.No. 305, Gayatri Annapurna Apartments, Boyawada, Nalgonda, T.S., Pin-508 001, hereafter My Name is known as MEENA RAMAJALI (New Name). NT-334205

★I, SHAIK NAZNEEN RIAZ, R/o. 8-3-320/C-Block, Flat No. 404, Keerthi Apartments, Behind Saradhi Studios, Yellareddyguda (Srinagar Colony P.O), Hyderabad-500 073. Henceforth be known as NAZNEEN RIAZ SHAIK, W/o. Abdul Riaz Shaik. NT-327830

KS BAKERS PVT LTD
hiring the below positions:
COUNTER SALES STAFF:
Qly: 10th Freshers can apply.
Minimum age: 18 Years
Salary: 18k to 23k CTC per month (ESI / PF / Food / Accommodation available)
Work Location: HYDERABAD
Send CV to jobs@ksbakers.com
Contact HR at 7997980088 / 7997955436

KS BAKERS PVT LTD
hiring the below positions:
OUTLET MANAGERS:
Qly: Any Degree / Hotel Management
Experience: 3 to 8 Years
Salary: 30 to 40 K CTC per month.
CORPORATE SALES MANAGER / EXECUTIVE:
Qly: Any Degree Minimum 1 to 3 years Relevant Experience (Field)
Salary: 20k to 50k Per Month
Work Location: HYDERABAD
Send CV to jobs@ksbakers.com
Contact HR at 7997980088 / 7997955436

CHANGE OF NAME

★I, N.L.K. DURGA GUTTIKONDA, W/o. T.Narayana Rao, R/o. 7-4-68/A/1, Opp. More Super Market, Ferozguda, Hyderabad-500 011. Change My Name as TAMMISETTY KANAKADURGA. NT-327831

★I, GADDAM MADHUMIKA REDDY, D/o. Gaddam Upender Reddy, R/o. Plot No. 943, Defence Colony, Sainikpuri, Tirumalagiri, Hyderabad, Telangana-500 093. I Changed My Name GADDAM MADHUMIKA to GADDAM MADHUMIKA REDDY. NT-320395

★I, PENMATSA KRISHNAM RAJU, S/o. Penmetsa Satya Narayana Raju, Plot No. 28, F.No. 205, Arun Apt., B.N.Colony, KPHB Colony, K.P., Hyd., Medchal Dist., Pin-500 072, have Changed My Name as PENMETSA KRISHNAM RAJU. NT-327834

LOST

★I, JITENDER SAXENA, S/o. Shri Mahander Nath Chaudhry, R/o. F-109, పటేల్ బ్రైట్ వ్యూ, కొకుర్ రోడ్, యాప్రాల్, హైదరాబాద్-500 010, T.S. నా ఒరిజినల్ పాస్‌పోర్ట్ (బేరింగ్ No. F9914981) 10-01-2022 తేదీన హౌస్ షిఫ్టింగ్ చేస్తున్న సమయంలో పోయినది. దొరికినచో సంప్రదించండి: 7042245444. NT-327832

★I, PODDATURI PRAVALIKA, D/o. Amarnath Poddaturi, R/o. H.No. 16-118, Srikrishna Nagar, Dilsukhnagar, Rangareddy Dist.-60. I taking Xerox, Xerox Shop at Kothapet Lost My Passport No: B0652570. If found any person, Call: 9177653315. NT-895

★I, S.KUNDAN, S/o. Late Bhagawathi Lal, R/o. H.No. 3-13-110/38, Surya Nagar, Near Govt. Hospital, Mallapur, Telangana State, Pin-500 076, have Lost My Original Registered Link Document 4357/1986, Dated 18-09-1986, Registered at SRO Uppal, while shifting household articles during the Month of October, 2023. If anybody found, please return the same to the above address or Call: 9346930068. NT-97376

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడ మైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

4 లైన్లకు రూ.400/- ప్రతి అదనపు లైనుకు రూ.75/-
Cell: 9848077857
9182777202 | 9182777126 | 9182777805
9182777125 | 9182777806 | 9182777204
9182777209 | 9182777205

తలపై బీరు బాటిళ్లతో..

వెంగళరావునగర్, మే 18: సీసా కోసం క్యూలైన్‌లో నిలబడి ఫోన్ పే ద్వారా డబ్బు చెల్లించినా..మద్యం దుకాణం నిర్వాహకులు మద్యం సీసా ఇవ్వడంలో జాప్యం చేశారు. ఆవేశానికి లోనైన మందుబాబు దూషించేసరికి..వైన్ షాపు నిర్వాహకులు బీరు బాటిళ్లతో మందుబాబు పై దాడికి పాల్పడ్డారు. ప్రతీకారంతో మందుబాబు భార్య వైన్ షాపులోకి జొరబడి..నిర్వాహకుల పై దాడి చేసి మద్యం సీసాలను ధ్వంసం చేసింది. అడ్డుకునేందుకు యత్నించిన మధురానగర్ పోలీసుల జుట్టు పట్టుకుని ఈడ్చి కొట్టింది. ఈ ఘటన మధురానగర్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. వెంగళరావునగర్ కాలనీలో నివాసం ఉండే సినిమాటోగ్రాఫర్ ఎర్రోళ్ల రమేశ్(47) శుక్రవారం రాత్రి మధురానగర్‌లోని మధురా వైన్స్‌కు వెళ్లాడు. అతడి భార్య షాహెదా సరుకుల కోసం పక్కనే ఉన్న సూపర్ మార్కెట్‌కు వెళ్లింది. మధురానగర్ వైన్స్ ముందు రమేశ్ క్యూలో నిలబడి మద్యం సీసా కొనుగోలు చేసి ఆన్‌లైన్ పేమెంట్ చేశాడు. మద్యం సీసా ఇవ్వడంలో కొంత జాప్యం జరిగింది. దీంతో మద్యం షాప్ నిర్వాహకులను దుర్భాషలాడాడు. ఆవేశానికి లోనైన మద్యం షాపులో పనిచేసే సిబ్బంది బయటకు వచ్చి గొడవకు దిగారు. బీరు బాటిళ్లతో రమేశ్ తల పై దాడి చేసి గాయపర్చారు. భర్తను అలా చూసేసరికి ఆ ఇల్లాలికి కోపమొచ్చింది. దీంతో మద్యం షాపులోకి జొరబడి అందులో పని చేసే వారి పై దాడి చేసింది. మద్యం షాపులోని సీసాల్ని నేలకేసి పగులగొట్టింది. అడ్డుకునేందుకు యత్నించిన పోలీసులను జుట్టు పట్టుకుని ఈడ్చి..వారి చేతుల్లోని ట్యాబ్‌ను లాక్కుని విసిరికొట్టింది. దీంతో రమేశ్ ఇచ్చిన ఫిర్యాదుతో మధురా వైన్స్ షాప్ నిర్వాహకుల పై కేసు నమోదు చేశారు. వైన్ షాప్ క్యాషియర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మందుబాబు భార్య షాహెదా పై కేసు నమోదైంది. అలాగే మధురానగర్ పోలీసుల పై దాడి చేసిన షాహెదా పై హోంగార్డ్ డి.ఎం.బాషా ఫిర్యాదుతో ఇంకో కేసు నమోదైంది. ఈ మేరకు మధురానగర్ పోలీసులు మూడు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

నిరుద్యోగులను మోసగిస్తున్న వ్యక్తి అరెస్ట్

సిటీబ్యూరో, మే 18 (నమస్తే తెలంగాణ): రైల్వే, ఇన్‌కమ్‌ట్యాక్స్ డిపార్ట్‌మెంట్‌లో ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ డబ్బులు వసూలు చేస్తూ నిరుద్యోగులను మోసగిస్తున్న మోసగాడిని టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. వివరాల్లోకి వెళితే...తెలానిప్రాంతానికి చెందిన సూర్యదేవర అనిల్‌కుమార్ ఉపాధికోసం నగరానికి వలస వచ్చి, సికింద్రాబాద్‌లోని యాప్రాల్‌లో నివాసముంటున్నాడు. వాట్సాప్ గ్రూపుల్లో నుంచి అమాయకుల ఫోన్ నంబర్లను సేకరించి, రైల్వే, ఇన్‌కమ్‌ట్యాక్స్ డిపార్ట్‌మెంట్లలో ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ మోసగిస్తాడు. ఈ క్రమంలోనే 2023లో నందికొట్కూరు పోలీసులకు పట్టుబడి జైలు శిక్ష అనుభవించాడు. అయినా అతడి ప్రవర్తనలో మార్పు రాలేదు. నగరానికి చెందిన షేక్ హుస్సేన్‌కు ఇన్‌కమ్‌ట్యాక్స్ డిపార్ట్‌మెంట్‌లో ఇన్‌స్పెక్టర్‌గా ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మబలికాడు. నిందితుడి సూచన మేరకు డబ్బులు చెల్లించిన బాధితుడు పాట్నాకు వెళ్లి నకిలీ జాయినింగ్ లెటర్ తీసుకున్నాడు. అది నకిలీదని తేలడంతో మరోసారి సౌత్‌సెంట్రల్ రైల్వేలో ఉద్యోగావకాశం కల్పిస్తానని నమ్మబలికాడు. ఈ క్రమంలో సికింద్రాబాద్‌లోని సౌత్‌సెంట్రల్ రైల్వే కార్యాలయంలో టీటీఈ నవీన్‌కుమార్ వద్ద ఆరు నెలలపాటు షేక్ హుస్సేన్‌కు శిక్షణ పేరుతో పనిచేయించాడు. అందుకోసం నవీన్‌కుమార్ రూ.10లక్షలు వసూలు చేశాడు. అదే క్రమంలో రాజేశ్ అనే వ్యక్తికి సాఫ్ట్‌వేర్ కంపెనీని పెట్టిస్తానంటూ నమ్మించి రూ.85వేలు వసూలు చేశాడు. కాని వారికి ఎలాంటి కంపెనీ పెట్టించకపోవడం, ఉద్యోగం కల్పించకపోవడంతో మోసపోయినట్లు గ్రహించిన బాధితులు పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని, నిందితుడు అనిల్‌కుమార్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

నకిలీ డిగ్రీ సర్టిఫికెట్లు విక్రయిస్తున్న ముఠా ..

సిటీబ్యూరో, మే 18 (నమస్తే తెలంగాణ): నకిలీ డిగ్రీ సర్టిఫికెట్లు తయారు చేసి, విక్రయిస్తున్న ముఠా గుట్టును రాచకొండ ఎస్‌వోటీ పోలీసులు రట్టు చేశారు. నకిలీ సర్టిఫికెట్లు తయారు చేసి విక్రయిస్తున్న వ్యక్తితో పాటు నకిలీ సర్టిఫికెట్లు కొనుగోలు చేసిన వ్యక్తిని అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి వారణాసిలోని మహాత్మాగాంధీ కాశీ విద్యాపీఠ్, బీహార్‌లోని బాబా సాహెబ్ భీమ్‌రావ్ అంబేద్కర్ యూనివర్సిటీకి చెందిన పలు డిగ్రీ సర్టిఫికెట్లు, రెండు ఫోన్లు, ల్యాప్‌టాప్‌లను స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే... మెహిదీపట్నం, నానల్‌నగర్‌కు చెందిన మహ్మద్ అబ్రార్ హుస్సేన్(45) వృత్తిరీత్యా కన్సల్టెంట్ నిర్వహిస్తాడు. సులభంగా డబ్బులు సంపాదించాలనే దురాశతో మహ్మద్ అబ్రార్ హుస్సేన్ నకిలీ ఎడ్యుకేషనల్ సర్టిఫికెట్లను తయారు చేసి, విక్రయించడం ప్రారంభించాడు. ఈ క్రమంలో ఉత్తరప్రదేశ్‌కు చెందిన రామ్‌సింగ్ సహకారంతో గత రెండేళ్లుగా ఫొటోషాప్‌ను ఉపయోగించి నకిలీ సర్టిఫికెట్లను తయారు చేసి, వీసా కోసం దరఖాస్తు చేసుకునే వారితో పాటు ఇతర ఎడ్యుకేషనల్ కన్సల్టెన్సీలకు విక్రయిస్తున్నాడు. అనంతరం ఆ సర్టిఫికెట్లను సదరు కన్సల్టెన్సీ నిర్వాహకులు రూ.30వేల నుంచి రూ.40వేల వరకు ప్యాకేజీ రూపంలో వసూలు చేసి, అవసరమున్న వారికి ఎడ్యుకేషనల్ సర్టిఫికెట్లతో పాటు వీసా పొందడానికి అవసరమైన ఇతర పత్రాలను సమకూరుస్తున్నారు. సమాచారం అందుకున్న మహేశ్వరం జోన్ ఎస్‌వోటీ పోలీసులు ఈనెల 16న మహ్మద్ అబ్రార్‌తో పాటు నకిలీ సర్టిఫికెట్ కొనుగోలు చేసిన సయ్యద్ ఇస్మాయిల్ మహ్మద్(28)ను అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు.

సైబర్ నేరగాళ్లకు సహకరిస్తున్న ఐదుగురు..

సిటీబ్యూరో, మే 18 (నమస్తే తెలంగాణ): నకిలీ బ్యాంకు ఖాతాలు తెరిచి సైబర్ నేరగాళ్లకు సహకరిస్తున్న ఐదుగురు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి 65పాస్‌బుక్‌లు, 14డెబిట్‌కార్డులు, 31సిమ్‌కార్డులు, 6సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే.. ఉత్తరాఖండ్ ప్రాంతానికి చెందిన ఆరిఫ్ సైఫ్(40) వృత్తిరీత్యా సివిల్ వర్కర్. ఉపాధి కోసం 2009లో సౌదీ వెళ్లిన సైఫ్ గృహ నిర్మాణ రంగంలో పనిచేశాడు. అక్కడ యూపీకి చెందిన జాయిద్, పంజాబ్‌కు చెందిన సందీప్‌సింగ్‌లతో పరిచయం ఏర్పడింది. ఈ క్రమంలో తాము క్రిప్టో కరెన్సీ వ్యాపారం చేస్తున్నామని, అందుకోసం తమకు బ్యాంకు ఖాతాలు అవసరమని జాయిద్, సందీప్ సైఫ్‌కి చెప్పారు. ఆకర్షితుడైన ఆరిఫ్ సైఫ్ నగరంలోని చాదర్‌ఘాట్‌కు చెందిన ఫాతిమాబేగంతో కలిసి బ్యాంకు ఖాతాలు తెరిచారు. ఫాతిమా అల్లుడు మహ్మద్ అబ్దుల్ నవీద్, కుమారుడు సోహిల్‌ఖాన్, మహ్మద్ దడెఖాన్, సోహెల్‌ఖాన్‌లతో కలిసి సిమ్‌కార్డులు కొనుగోలు చేసి, నకిలీ బ్యాంకు ఖాతాలను తెరిచి దుబాయ్‌లోని సైబర్ నేరగాళ్లకు సరఫరా చేస్తున్నారు. నిందితుల నుంచి 82 బ్యాంకు ఖాతాలను గుర్తించినట్లు పోలీసులు తెలిపారు.ఈ ఖాతాల ద్వారా సుమారు రూ.5 కోట్ల వరకు సైబర్ నేరగాళ్లు దండుకున్నట్లు పోలీసులు వివరించారు. వారికి సహకరిస్తున్న ఆరిఫ్ సైఫ్, అబ్దుల్ నవీద్, సోహెల్ ఖాన్, మహ్మద్ దడెఖాన్, సోహెల్ ఖాన్‌లను పోలీసులు అరెస్టు చేశారు.

తలుపులు పగులగొట్టి నగదు చోరీ

బంజారాహిల్స్, మే 18: ఆఫీసుకు వెళ్లొచ్చేసరికి గుర్తుతెలియని వ్యక్తులు ఇంట్లోకి ప్రవేశించి రూ.20లక్షల నగదు చోరీ చేశారు. ఈ ఘటన జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. జూబ్లీహిల్స్ రోడ్ నం.52లో నివాసం ఉంటున్న డా.అశోక్‌కుమార్ అలీమ్‌చందానీ సైకియాట్రిస్ట్. ఈ నెల 17న ఉదయం ఇంటికి తాళం వేసి ఆస్పత్రికి వెళ్లాడు. రాత్రి 8గంటల సమయంలో తిరిగివచ్చిన డా.అశోక్ కుమార్ ఇంట్లోకి వెళ్లిచూడగా బెడ్‌రూమ్‌లోని అల్మారాతో పాటు సేఫ్‌లాకర్ పగులగొట్టి ఉంది. లాకర్‌లో ఉండాల్సిన రూ.20లక్షల నగదు చోరీకి గురైంది. మెట్ల పై నుంచి గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లోకి ప్రవేశించినట్లు గుర్తించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు ఐపీసీ 454, 380 సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కాగా, చోరీకి పాల్పడిన నిందితుడిని పోలీసులు నారాయణపేటలో అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. గతంలో కూడా నిందితుడు పలు దొంగతనాలకు పాల్పడినట్లు తెలుస్తున్నది.

అమ్యూజ్‌మెంట్ లైసెన్స్ లేకుండా మ్యూజిక్

టాస్ రెస్టారెంట్‌పై కేసు

బంజారాహిల్స్,మే 18: అమ్యూజ్‌మెంట్ లైసెన్స్ లేకుండానే భారీ మ్యూజిక్‌ను ప్లే చేస్తున్న రెస్టారెంట్ నిర్వాహకులపై బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. కమలాపురి కాలనీ ప్రధాన రహదారిపై ఇటీవల 'టాస్' ది పార్టీ హౌజ్ పేరుతో రెస్టారెంట్ ఏర్పాటు చేశారు. పోలీసుశాఖ నుంచి అమ్యూజ్‌మెంట్ లైసెన్స్ లేకుండానే రోజూ భారీ ఎత్తున మ్యూజిక్ ప్లే చేస్తున్నట్లు గుర్తించిన పోలీసులు శుక్రవారం రాత్రి తనిఖీ చేశారు. లైసెన్స్ లేకుండా అర్ధరాత్రి దాకా మ్యూజిక్ ప్లే చేస్తుండటంతో ఐపీసీ 188, 290 సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

స్విగ్గీస్ నుంచి మాట్లాడుతున్నామంటూ..

బంజారాహిల్స్, మే 18: స్విగ్గీస్ నుంచి మాట్లాడుతున్నామంటూ మహిళను బురిడీ కొట్టించి సైబర్ నేరగాళ్లు రూ.95వేలు కాజేశారు. ఈ ఘటన ఫిలింనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. టోలీచౌకి సమీపంలోని బృందావన్ కాలనీలో నివాసం ఉంటున్న అస్మా ఫాతిమాకు గుర్తు తెలియని వ్యక్తి ఫోన్ చేశాడు. తాము స్విగ్గీస్ నుంచి మాట్లాడుతున్నామని, మరిన్ని మెరుగైన సేవలు పొందేందుకు అవ్వల్ డెస్క్ అనే యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించాడు. యాప్ డౌన్‌లోడ్ చేసుకోవడంలో సాయపడతానంటూ ఎనీ డెస్క్ ద్వారా ఆమె ఫోన్‌పే అకౌంట్‌లోని యూపీఐ నంబర్‌ను ఉపయోగించి రూ.95వేలను వేరే అకౌంట్‌లోకి ట్రాన్స్‌ఫర్ చేశాడు. దీంతో అప్రమత్తమైన అస్మా ఫాతిమా ఎస్‌బీఐ కస్టమర్ కేర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేసింది. అయితే అప్పటికే నగదు వేరే వ్యక్తులకు ట్రాన్స్‌ఫర్ కావడంతో శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు ఐపీసీ 420తో పాటు ఐటీ యాక్ట్ 66(సి), 66(డీ) కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

కందుకూరు, మే 18 : రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందగా, మరో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసుల కథనం ప్రకారం.. కడ్తాల్ మండల పరిధిలో గల ఓ ప్రైవేట్ సంస్థలో కొత్తలపల్లి సందీప్ కుమార్ (44) సూపర్‌వైజర్‌గా పని చేస్తున్నాడు. స్నేహితుడు రోమియోతో కలిసి హైదరాబాద్ నుంచి ఇరువురు బైక్‌పై వస్తున్నారు. మధ్యలో గూడూరు గేటు వద్దకు రాగానే.. ముందు అతి వేగంగా, నిర్లక్ష్యంగా వెళ్తున్న ఆటోను వెనుక నుంచి ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో సందీప్ కుమార్ అక్కడికక్కడే మృతి చెందగా స్నేహితుడికి తీవ్రగాయాలయ్యాయి. కందుకూరు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియ దవాఖానకు తరలించారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు.

సత్తా చాటిన భాష్యం విద్యార్థులు



జూబ్లీహిల్స్, మే18: తెలంగాణ ఈఏపీ సెట్-2024లో భాష్యం విద్యార్థులు సత్తా చాటారు. శనివారం విడుదలైన ఫలితాల్లో 100 లోపు 12 స్టేట్ ర్యాంకులతో భాష్యం ది బెస్ట్ అని నిరూపించారని విద్యాసంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ తెలిపారు. ఎం.సాయి యశ్వంత్ రెడ్డి రాష్ట్ర 5 వ ర్యాంకు, ఎం.జిష్ణుసాయి 11 వ ర్యాంకు, కె.హర్షిత 13 వ ర్యాంకు, కె.మనీష్ చౌదరి 28 వ ర్యాంకు, కె.ప్రభాస్ 31 వ ర్యాంకు, టి.ముని కార్తిక్ 58 వ ర్యాంకు, పి.శ్యామ్ 63 వ ర్యాంకు, ఎం.సాయి జశ్వంత్ రెడ్డి 65 వ ర్యాంకు, ఎం.గణేశ్ దత్తా 93 వ ర్యాంకు, ఎం.శ్రీచరిత సాయి 94 వ ర్యాంకు, డి.పూజ 97 వ ర్యాంకు, కె.ఆర్.ఎస్.వి. సుమన్విత, 100 వ ర్యాంకు వంటి 100 లోపు ర్యాంకులతో భాష్యం విద్యార్థులు సత్తా చాటారన్నారు. భాష్యం ఐఐటీ, జేఈఈ, అకడమిక్, మెడెక్స్ విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులతో ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర స్థాయి ఈఏపీ సెట్ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు చైర్మన్ భాష్యం రామకృష్ణ, డైరెక్టర్ భాష్యం హనుమంతరావు అభినందనలు తెలిపారు.